క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని ఓదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: మండలంలోని గోనుమాకులపల్లిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తలారి మునెప్ప నివాసానికి మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ సోమవారం వెళ్లారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మునెప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మునెప్ప కుమారుడు చెన్నప్పను ఓదార్చారు. పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శంకరప్ప పాల్గొన్నారు.

పుంగనూరు అర్బన్ సీఐగా జయరాంనాయక్

పుంగనూరు : పట్టణ అర్బన్ సీఐగా జయరాం నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు నుంచి ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ రాఘవరెడ్డి లీవ్‌లో వెళ్లారు. కొత్త సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరు భంగం కలిగించిన సహించేది లేదని స్పష్టం చేశారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పుంగనూరు : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని వైద్యాధికారి రంజిత స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని తూర్పుమొగసాల హెల్త్ క్లినిక్ వద్ద డెంగీ నివారణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టారు. వైద్యాధికారి మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే అమలు చేయాలని ఆదేశించారు. డెంగీ వ్యాధిని నివారించేందుకు సమష్టిగా పనిచేయాలని తెలిపారు.

'ఆదర్శ' పనితీరు అభినందనీయం

పుంగనూరు : మండలంలోని అడవినాథునికుంటలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బోధన, భోజనం, వసతి సంతృప్తికరంగా ఉందని, సిబ్బంది పనితీరు అభినందనీయమని జీసీడీఓ ఇంద్రాణి తెలిపారు. సోమవారం ఆమె మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అలాగే తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధన తీరును గమనించారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం వడ్డించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ పాల్గొన్నారు.

టీడీపీ నేతలపై చర్యలకు డిమాండ్

పలమనేరు : పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలో సీపీఎం నేత రామారావుపై దాడి చేసిన టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని స్థానిక సీపీఎం నేతలు ఓబుల్‌రాజు, గిరిధర్ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఇలాంటి స్వార్థపూరితమైన పాలన గతంలో ఎన్నడూ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆక్రమణల తొలగింపు



దుకాణాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

పలమనేరు : పట్టణంలోని రంగబాబు సర్కిల్ వద్ద బస్‌షెల్టర్‌ను ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన కొబ్బరి కాయల దుకాణాలను మున్సిపల్ అధికారులు సోమవారం తొలగించారు. ‘టెంకాయల దుకాణంగా బస్ సెల్టర్’ అనే శీర్షికన సోమవారం సాక్షిలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి వెంటనే ఆక్రమణల తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

'గ్రీవెన్స్'కు లేని స్పందన

పలమనేరు : ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు పెద్దగా స్పందన కనిపించలేదు. కేవలం 20 మంది మాత్రమే అర్జీలు సమర్పించారు. ఆర్డీఓ మనోజ్‌రెడ్డి ఈ మేరకు వినతులు స్వీకరించారు. గ్రీవెన్స్‌పై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పుంగనూరు బస్టాండ్ వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్, గంగవరం : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, వి.కోట: కేక్‌కట్ చేస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ







మహానేతా.. మరువలేం నీ ఘనత

ఏళ్లు గడచినా ప్రతి మదిలో నీ జ్ఞాపకాలు పదిలం.. సంక్షేమ పథకాలను తలచుకుంటే నీ పాలనే గుర్తుకు వస్తుంది.. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పిల్లలను చూస్తే నీ ఆశయమే మనసులో మెదులుతుంది.. కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదను నిశితంగా పరిశీలిస్తే నీ చిరునవ్వులోని ప్రశాంతత కనిపిస్తుంది.. ఆర్థికాభివృద్ధి సాధించిన అన్నదాతలోని ధీమాను గమనిస్తే ఉచిత విద్యుత్ ఫైలుపై నీ తొలి సంతకం జ్ఞప్తికి వస్తుంది.. అందుకే మహానేతా.. మరువలేం నీ ఘనత అంటూ ప్రజానీకం నీరాజనాలు సమర్పిస్తోంది.. మా కోసం మళ్లీ పుట్టవా రాజన్నా.. అంటూ ఆశగా ఎదురుచూస్తోంది.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. పలమనేరు.. పుంగనూరు.. కుప్పం నియోజకవర్గాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పలు ప్రాంతాల్లో నిరుపేదలకు అన్నదానం చేశారు. ప్రజలు సైతం ఎక్కడికక్కడ వైఎస్ చిత్రపటాలను ఏర్పాటు చేసి అంజలి ఘటించారు. మహానేత సేవలను స్మరించుకున్నారు.

- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- దివంగత ముఖ్యమంత్రికి ఘనంగా నివాళి
- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పలమనేరు : జనం కోసం పుట్టి వారి గుండెల్లో వైఎస్సార్ కొలువై ఉన్నారని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ కొనియాడారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంకటేగౌడ మాట్లాడుతూ మహానేత చేపట్టిన ఎన్నో సంక్షేమపథకాలు పేదల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. మండలంలోని మొరం పంచాయతీ నక్కపల్లెలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. పెంగరగుంటలోనూ వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, కౌన్సిలర్లు నాగరాజ్, శ్యామ్‌సుందర్, శ్యామ్, హైదర్, కమాల్,హేమంత్, రమేష్‌రెడ్డి, చెంగారెడ్డి, విశ్వనాథ రెడ్డి, రాజారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నవీన్, షరీఫ్, నరేష్,భరత్, ముజ్జు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు : పట్టణంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప, సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్‌షరీఫ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా మాజీ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, బోయకొండ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి ఆధ్వర్యంలో రాజన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే యువజన సంఘ నాయకులు తుంగా మంజునాథ్,ఇర్ఫాన్, నూర్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఎస్టీఎఫ్ సిద్దిక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేంద్ర, కౌన్సిలర్లు పూల త్యాగరాజు, కిజర్‌ఖాన్, హర్షద్‌అలీ, భారతి, నటరాజా, మైనార్టీ నాయకులు ఖాదర్, మహబూబ్‌బాషా, మన్సూర్, జావీద్, షబాజ్, అయాజ్, ఖాజా, ఆసిఫ్, లడ్డూ, వాహిద్, అష్రఫ్, రమీజ్, అహమ్మద్, నవాజ్, నిజాం, అఫ్రీద్, రియాజ్, మున్నా, సర్దార్, అజీమ్, రాజేష్, సురేష్, సుబ్బన్న, ఖాదర్ బాషా, హేమంత్ పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె : స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, జి. నాగభూషణరెడ్డి పాల్గొన్నారు. అలాగే కొలింపల్లె క్రాస్‌లో సర్పంచ్ సోని, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, బీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అలాగే కొండామర్రిలో సర్పంచ్ జయసుధమ్మ, ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. లద్దిగంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, చారాలలో సర్పంచ్ విజయకుమారి నేతృత్వంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, నేతలు వెంకటరమణ, పవన్‌కుమార్, కల్యాణ్‌భరత్, హరీష్‌రాయల్, రమణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, ఓబులేసు, శంకరప్ప ,మల్లీశ్వర్‌రెడ్డి, హుస్సేన్, రవి, నారాయణరెడ్డి, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.





పలమనేరులో వైఎస్సార్‌కు జోహార్లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ తదితరులు, పెద్దపంజాణిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

సదుంలో..

సదుం: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ పాలన చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసుల రెడ్డి, ఉషారాణి, మురళీ రెడ్డి, వెంకటరమణ, జగన్నాథం, నాయకులు భాస్కర్ రెడ్డి, బాబురెడ్డి, సయ్యద్‌బాషా, ఖజాపీర్, వెంకటస్వామి, శివారెడ్డి, రమేష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, రామచంద్రయ్య, నారాయణ రెడ్డి, సీతాపతి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఏనాటికి ప్రజలు మరవలేరని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి కొనియాడారు. మండలంలోని చీలంపల్లెలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను వైఎస్సార్‌సీపీ నేతలు పంపిణీ చేశారు. తీర్థం సచివాలయం వద్ద సర్పంచ్ జ్యోతమ్మ, ఎంపీటీసీ సభ్యులు రవీంద్రమ్మ ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప జయకుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కార్తీక్, వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు వెంకటేష్, బాలకృష్ణగౌడు, రమణా రెడ్డి, రవిచంద్ర, రాజప్ప, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, బాస్కర్‌మొదలి, జగదీష్ పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: రాజన్న విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ మండలంలోని అప్పినపల్లెలో సర్పంచ్ ధనంజయ అధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగల్ విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచ్‌లు జాఫర్, చంద్రమోహన్, భాస్కర్, వెంకట్ భార్గవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అతావుల్లా, కృష్ణప్ప, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. మహానేత చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: రైతుల ఆత్మబంధువు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి అని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ కొనియాడారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్ఏ గౌస్, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, వైస్ సర్పంచ్ అక్మల్, ఎంపీటీసీ సభ్యుడు చలపతి, సుబ్బన్న, నాయకులు గోపిరెడ్డి, శ్రీరాములురెడ్డి, కిషోర్‌రెడ్డి కుమార్‌రాజా, శశికళ, సరస్వతి, సుధాకర్‌రెడ్డి, పూలనాగ పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: స్థానిక వైఎస్సార్ సర్కిల్లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ మండల కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్‌లు మురళీకృష్ణ, సికిందర్, ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు మంజునాథ్, వెంకటరమణ, నేతలు నాగిరెడ్డి, అరవింద్, నారాయణస్వామి, తజ్‌ముల్‌పాషా, అశోక్, రాంబాబు, సుగుణప్ప,యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కుప్పం రూరల్‌లో..

కుప్పంరూరల్ : మండలంలోని మల్లానూరు, తంబిగానిపల్లె, వెండుగంపల్లెలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష, సర్పంచ్ ధర్మ, శీను, పొన్నుణి, సీపీ మనోహర్ పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: స్థానిక ఏడో మైలు వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద మహానేత జయంతి నిర్వహించారు. రాళ్లబూదుగూరులోని పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, రెస్కో మాజీ వైస్ చైర్మన్ కోదండరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు చంగప్ప, పెద్దన్న, కృష్ణమూర్తి, నాగభూషణమ్మ, నాయకులు ఏపీ జయరాం, ప్రభాకర్‌రెడ్డి, సైపుల్లా, గజ్జల రమేష్, అశ్వత్‌బాబు, మండల కో–ఆప్షన్ సభ్యుడు నిసార్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పం : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రమేష్ రెడ్డి, మునిరత్నం, మోహన్, మురుగేష్, గణపతి, మోహన్‌రామ్, విజయ్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె : పీఈఎస్ మెడికల్ కళాశాల ఎదుట బస్టాండ్, ఓయస్ కొత్తూరు, సంగనపల్లె, పాగురుపల్లె క్రాస్ వద్ద వైఎస్సార్ జయంతి జరుపుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వరలక్ష్మి, పార్టీ మండల కో–కన్వీనర్ హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



మల్లానూరులో..



కుప్పంలో..



గుడుపల్లెలో..



శాంతిపురంలో..



అప్పినపల్లెలో..



బైరెడ్డిపల్లెలో..



చౌడేపల్లెలో..



కొలింపల్లె క్రాస్‌లో..



సదుం: కేక్ కట్ చేస్తున్న పెద్దిరెడ్డి



రామకుప్పంలో..

అధైర్యపడకండి..అండగా ఉంటాం

పుంగనూరు : టీడీపీ నేతల దాడులు, దౌర్జన్యాలకు ఎవరూ అధైర్యపడకండి అని, తాము అండగా ఉంటామని మాజీ ఎంపీ రెడ్డెప్ప భరోసా ఇచ్చారు. సోమవారం ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఉడా మాజీ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డితో కలసి ఆయన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రెడ్డెప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సూచనల మేరకు క్యాడర్, ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. పచ్చపార్టీ నేతల ఆగడాలకు పోలీసులు మద్దతు ఇస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆస్తులను ధ్వంసం చేయడం మంచిది కాదని హెచ్చరించారు. పుంగనూరులో ఇండోర్ స్టేడియం, రొంపిచెర్లలో నీటి ట్యాంకులు , ఇళ్లు కూల్చివేయడం బాధకరమన్నారు. అధికారంలో ఉన్న నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరి కాదని హితవు పలికారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తాము ఇలా చేసి ఉంటే మీరు ఈరోజైనా ఇక్కడ తిరిగేవారా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో పుంగనూరును అభివృద్ధి చేసేందుకు పోటీ పడాలని, దాడులు, దోపిడీలు వద్దని సూచించారు. సమావేశంలో సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్‌షరీఫ్, బోయకొండ మాజీ డైరెక్టర్లు రాజేష్, సురేష్, మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, అయాజ్, జావీద్, మమ్ము, అమ్ముకుట్టి పాల్గొన్నారు.

దాడులు.. కేసులకు భయపడం

సదుం : టీడీపీ నేతల దాడులు, అక్రమ కేసులకు భయపడేది లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సదుంలో ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అధైర్యపడాల్సిన పనిలేదని, తామందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 2029లో వైఎస్సార్‌సీపీనే మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు సమైఖ్యంగా ఉండాలని, గ్రామాల్లో ఒక్క కార్యకర్తకు ఆపద వచ్చినా ఆదుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటింటి పర్యటన చేపడతారని వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, నేతలు తిమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, సయ్యద్ బాషా, రమేష్ రెడ్డి, శ్రీనివాసులు రమేష్ పాల్గొన్నారు.





పుంగనూరు : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప, పక్కన భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్, సదుం: విలేకర్లతో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి

పలమనేరులో పరిశ్రమల స్థాపనకు కృషి

పలమనేరు : నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఎంపీ దుగ్గిమెళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. పలమనేరు ప్రాంతానికి నైపుణ్యాభివృద్ధి సంస్థలు, మామిడి పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. పలమనేరు–కృష్ణగిరి రోడ్డును ఫోర్ లైన్‌గా మార్చుతామని చెప్పారు. సమావేశంలో టీడీపీ నేత ఆర్వీ బాలాజీ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పెద్దపంజాణి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. కెళవాతి గ్రామంలో ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి, నేతలు ఆనంద్, చలపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

పలమనేరు : పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ వద్ద చెన్నై శంకర నేత్రాలయ వైద్యులు సోమవారం నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ క్యాంపునకు 120మంది రోగులు హాజరుకాగా వీరిలో 50మందికి బుధవారం చెన్నై శంకర్ నేత్రాలయ ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వైద్యులు వినోద్, మురళీకృష్ణ తెలిపారు.

రోగులకు పండ్ల పంపిణీ

పుంగనూరు : పట్టణంలోని లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్‌లో రోగులకు క్లబ్ సభ్యులు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

'ఆదర్శ' విద్యార్థులకు స్కాలర్‌షిప్



విద్యార్థులతో ప్రిన్సిపల్ రమ

పుంగనూరు : మండలంలోని అడవినాథునికుంటలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లు మంజూరైనట్లు ప్రిన్సిపల్ రమ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు వి.నాగసాయిరెడ్డి, ఎం.గీతిక, కె.గౌరిశిథర్, జీ.వైష్ణవి, ఎ.మయాన్‌తాజ్‌ను అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ కింద వీరికి ఏటా రూ.12 వేలు చొప్పున వస్తుందని వెల్లడించారు.